ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 27.06.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుంచి సీషెల్స్ లో పర్యటిస్తారు.

2. భారత్, యూకే సమగ్ర ఆర్థిక వాణిజ్య ఒప్పందం నుంచి వ్యాపారాలు గరిష్ట స్థాయిలో ప్రయోజనం పొందేలా చూసేందుకు దేశ వ్యాప్తంగా వెయ్యి మంది సలహా సిబ్బందిని నియామిస్తున్నారు.

3. వెనిజులా లో భారీ భూకంపం వచ్చిన ప్రాంతాల్లో సహాయం కోసం భారత్ ఆపరేషన్ అమిస్తాద్ ప్రారంభించింది.

4. భారత్, ఐర్లాండ్ జట్ల మధ్య టీ 20 సీరీస్ మొదటి మ్యాచ్ లో ఐర్లాండ్ 34 పరుగుల తేడాతో విజయం సాధించింది. FIH ప్రొ హాకి లీగ్ మ్యాచ్ లో భారత్ - పాకిస్థాన్ ను ఓడించింది.

**PM SEYCHELLES VISIT:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సీషెల్స్ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవ వేడుకలకు విశిష్ట అతిథిగా హాజరయ్యేందుకు ఈ ఉదయం మూడు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఆ దేశానికి బయలుదేరతారు. మోదీ చివరిసారిగా 2015లో సీషెల్స్‌ను సందర్శించారు. ఈ వేడుకల్లో భారత రక్షణ దళాల విభాగంతో పాటు రెండు భారతీయ నౌకాదళ నౌకలు కూడా పాల్గొంటాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పర్యటనలో మోదీ సీషెల్స్ అధ్యక్షుడు డాక్టర్ పాట్రిక్ హెర్మినీతో చర్చలు జరపనున్నారు, అలాగే ద్వైపాక్షిక సహకారానికి సంబంధించిన అన్ని అంశాలను సమీక్షించడంతో పాటు పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకోనున్నారు. సీషెల్స్ జాతీయ అసెంబ్లీని ఉద్దేశించి ప్రసంగించనున్నారు అక్కడ నివసిస్తున్న ప్రవాస భారతీయులతో సంభాషించనున్నారు . ఆయన ఈరోజు బొటానికల్ గార్డెన్స్‌ను సందర్శించి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు సీషెల్స్ కోస్ట్ గార్డ్ బేను కూడా

సందర్శించనున్నారు. భారత, సీషెల్స్ దేశాల మధ్య చారిత్రక, సాంస్కృతిక ప్రజల మధ్య ఉన్న సంబంధాల ఆధారంగా సుదీర్ఘకాల భాగస్వామ్యం ఉంది. హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఒక ముఖ్యమైన సముద్ర తీర పొరుగు దేశంగా, సీషెల్స్ భారతదేశ 'మహాసాగర్' విజన్‌లో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది.

**NSD**

**RURAL DEVELOPMENT CONFERENCE:**

ఈ నెల 28, 29 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనున్న 'జాతీయ గ్రామీణ అభివృద్ధి సదస్సు 2026'కు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షత వహించనున్నారు. రెండు రోజుల పాటు సాగే ఈ సదస్సులో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల గ్రామీణ అభివృద్ధి మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు  నిపుణులు పాల్గొంటారు. సమగ్ర గ్రామీణ అభివృద్ధిపై చర్చించడంతో పాటు, కీలకమైన ప్రతిష్టాత్మక కార్యక్రమాలను సమీక్షించి, గ్రామీణ భారతదేశ భవిష్యత్తు కార్యాచరణను రూపొందించనున్నారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నాయకత్వంలో జరుగుతున్న ఈ తరహా మొట్టమొదటి భారీ జాతీయ గ్రామీణ అభివృద్ధి సదస్సు ఇది. గ్రామాల అభివృద్ధి కోసం ఒక ఉమ్మడి వ్యూహాన్ని రూపొందించేందుకు ఈ సదస్సు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఒకే వేదికపైకి తీసుకురానుంది. ఈ చర్చల్లో ప్రధానంగా VB-G RAM G చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం, గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రణాళికా ప్రక్రియలను బలోపేతం చేయడం నరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా చూడటం వంటి అంశాలపై దృష్టి సారించనున్నారు.

**NSD**

**SHAH LAUNCH -BHARAT TAX:**

కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా భారతదేశపు మొట్టమొదటి సహకార ఆధారిత టాక్సీ సేవ 'భారత్ టాక్సీ'ని ఈరోజు గుజరాత్‌లోని గాంధీనగర్‌లో గల మహాత్మా మందిర్‌లో ప్రారంభించనున్నారు. మూడు రోజుల గుజరాత్ పర్యటనలో ఉన్న అమిత్ షా, ఈ రోజు పలు కీలక కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు సమీక్షా సమావేశాలకు కూడా అధ్యక్షత వహించనున్నారు. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘ్వీలతో పాటు సహకార రంగానికి చెందిన ప్రతినిధులు, 4,000 మందికి పైగా డ్రైవర్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. అమూల్, ఇఫ్కో, నాబార్డ్ సహా ఎనిమిది ప్రధాన సహకార సంస్థల మద్దతుతో 'సహకార్ టాక్సీ కోఆపరేటివ్ లిమిటెడ్'

అభివృద్ధి చేసిన ఈ భారత్ టాక్సీ, డ్రైవర్లకు గరిష్ట ఆర్థిక ప్రయోజనాలను నేరుగా చేరవేసేందుకు 'జీరో-కమిషన్' నమూనాపై పనిచేస్తుంది. గత ఏడాది డిసెంబర్‌లో దీని సాఫ్ట్ లాంచ్ జరిగినప్పటి నుండి, ఈ ప్లాట్‌ఫారమ్ గుజరాత్‌లోనే 1.5 లక్షల మందికి పైగా డ్రైవర్లను, ఏడు లక్షల మంది వినియోగదారులను నమోదు చేసుకుంది, అలాగే ప్రతిరోజు 3,500 కంటే ఎక్కువ రైడ్‌లను పూర్తి చేస్తోంది.

**NSD**

**JAISHANKAR - IFS OFFICERS:**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈరోజు ఢిల్లీలో మిడ్-కెరీర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్-II పూర్తి చేసుకుంటున్న 2010 బ్యాచ్‌కి చెందిన ఇండియన్ ఫారిన్ సర్వీస్ అధికారులతో సమావేశమయ్యారు. వికసిత్ భారత్ కోసం విదేశాంగ విధానాన్ని సిద్ధం చేయవలసిన ప్రాధాన్యతను తాను ఈ సందర్భంగా నొక్కి చెప్పినట్లు డాక్టర్ జైశంకర్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు. ఐఎఫ్ఎస్ అధికారులు సర్వీసులో మరింత ఉన్నతమైన బాధ్యతలను స్వీకరిస్తున్న తరుణంలో, వారి అనుభవం, సామర్థ్యాలు, నిర్ణయాత్మక నైపుణ్యాలు మరింత ముఖ్యమైనవిగా మారతాయని ఆయన పేర్కొన్నారు.

**NSD**

**J&K BOOSTS YATRA SECURITY:**

జమ్మూ కాశ్మీర్‌లో జూలై 3 నుండి ప్రారంభం కానున్న వార్షిక అమర్‌నాథ్ యాత్ర కోసం భద్రతా దళాలు సన్నద్ధతను ముమ్మరం చేశాయి. ఇందులో భాగంగా జమ్మూ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా గస్తీ, ఏరియా డామినేషన్ వ్యాయామాలు, కార్డన్ అండ్ సెర్చ్ కార్యకలాపాలను నిర్వహించారు. సరిహద్దు నిఘాను బలోపేతం చేయడానికి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి సీఐఎస్ఎఫ్, బీఎస్ఎఫ్ లతో కలిసి పోలీసులు అర్నియా సరిహద్దు ప్రాంతంలోని రథానా, సలేహర్, చక్ జగ్రూ పరిసర ప్రాంతాలలో లాంగ్-రేంజ్ పెట్రోలింగ్ నిర్వహించారని ఆకాశవాణి జమ్మూ ప్రతినిధి నివేదించారు.

**NSD**

**FUR. REV. GOYAL-CETA**

భారత్-యూకే సమగ్ర ఆర్థిక వాణిజ్య ఒప్పందం ద్వారా వ్యాపారాలు గరిష్ట ప్రయోజనాలను పొందేలా చేయడంలో సహాయపడటం కోసం దేశవ్యాప్తంగా వెయ్యి మంది సలహా సిబ్బందిని నియమిస్తున్నట్లు ట్రేడ్ పోర్టల్‌ను ఆధునీకరిస్తున్నట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. లండన్‌లో జరిగిన 10వ వార్షిక 'యూకే-ఇండియా వీక్'ను ఉద్దేశించి ప్రసంగించిన

గోయల్, భారత్-యూకే భాగస్వామ్యం సాంప్రదాయ వాణిజ్యానికి అతీతంగా సాంకేతికత, సావరిన్ ఏఐ, కీలక ఖనిజాలు, రక్షణ, స్వచ్ఛమైన ఇంధనం వంటి వ్యూహాత్మక రంగాలకు విస్తరించిందని అన్నారు. భారతీయ నిపుణులకు ఈ ఒప్పందం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, యునైటెడ్ కింగ్‌డమ్‌లో పనిచేసే అర్హులైన భారతీయ నిపుణులకు సామాజిక భద్రతా విరాళాల నుండి ఐదేళ్ల మినహాయింపును ఇది కల్పిస్తుందని మంత్రి తెలిపారు. ఈ సిఇటిఏ ఒప్పందం వల్ల భారతీయ నిపుణులు ఆ పొదుపు మొత్తాన్ని భారతదేశంలోని వడ్డీ వచ్చే, పన్ను రహిత ప్రావిడెంట్ ఫండ్ ఖాతాల్లోకి మళ్లించుకోవడానికి వీలవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం 'ఫ్రాజైల్ ఫైవ్' స్థితి నుండి ప్రపంచంలోనే అతిపెద్ద అవకాశాల దేశంగా గుర్తింపు పొందే స్థాయికి చేరుకుందని మంత్రి అన్నారు.

బైట్ - పీయూష్ గోయల్

**NSD**

**VENEZUELA**

వెనిజులాలో సంభవించిన రెండు శక్తివంతమైన భూకంపాల వల్ల మరణించిన వారి సంఖ్య 920కి పెరిగింది. దాదాపు మూడు వేల మూడు వందల మంది గాయపడ్డారు. రాజధాని నగరానికి సమీపంలో భూకంపాలు సంభవించిన తర్వాత, శిథిలాల కింద చిక్కుకున్న వారి ప్రాణాలను కాపాడేందుకు సహాయక సిబ్బంది తీవ్రంగా గాలిస్తున్నారు. మొదటిసారి 7.2 తీవ్రతతో భూకంపం రాగా, కొన్ని సెకన్ల వ్యవధిలోనే అంతకంటే బలమైన 7.5 తీవ్రతతో మరో భూకంపం సంభవించింది. ఈ రెండు భూకంపాలు భూమికి అతి సమీపంలో (తక్కువ లోతులో) సంభవించడం వల్ల వినాశనం మరింత తీవ్రంగా మారింది. వెనిజులాలో భారీ ప్రాణనష్టం, గాయాలు విస్తృతమైన వినాశనానికి కారణమైన ఘోర భూకంపాల నేపథ్యంలో మన దేశం ఈరోజు 'ఆపరేషన్ అమిస్తాద్'ను ప్రారంభించింది. వెనిజులా ప్రజలకు సంఘీభావం తెలిపేలా ఈ 'ఆపరేషన్ అమిస్తాద్' మానవతా సహాయ విపత్తు ఉపశమన (HADR) మిషన్‌గా చేపట్టారు.

**NSD**

**IMD-WEATHER:**

రాబోయే మూడు నుండి నాలుగు రోజుల్లో నైరుతి రుతుపవనాలు గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, బిహార్, ఉత్తరప్రదేశ్ ఉత్తరాఖండ్‌లోని మరికొన్ని ప్రాంతాలకు మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు

అనుకూలంగా ఉన్నాయని భారత వాతావరణ శాఖ ( IMD) తెలిపింది. ఈ వారంలో ఈశాన్య భారతదేశం, ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్  సిక్కిం ప్రాంతాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాబోయే మూడు రోజుల పాటు బిహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తీరప్రాంత ఆంధ్రప్రదేశ్, తీరప్రాంత కర్ణాటక, కేరళ, మాహె, కొంకణ్, గోవా, ఉత్తర అంతర్గత కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్  తెలంగాణ రాష్ట్రాలలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**NSD**

**CRICKET T20:**

గత రాత్రి బెల్‌ఫాస్ట్‌లో జరిగిన రెండు మ్యాచ్‌ల సిరీస్‌లోని మొదటి టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో ఐర్లాండ్ 34 పరుగుల తేడoffline భారత్‌ను ఓడించింది. ఏ ఫార్మాట్‌లోనైనా భారత్‌పై ఐర్లాండ్‌కు ఇదే తొలి విజయం. ఈ సిరీస్‌లోని రెండవ   చివరి టీ20 అంతర్జాతీయ మ్యాచ్ రేపు జరగనుంది.

**NSD**

**FIFA WORLD CUP:** ఫిఫా (FIFA) ప్రపంచకప్ 2026లో, గ్రూప్-I చివరి రౌండ్ మ్యాచ్‌లలో భాగంగా అమెరికాలోని మాసచుసెట్స్‌లో జరిగిన మ్యాచ్‌లో నార్వేపై ఫ్రాన్స్ 4-1 తేడాతో విజయం సాధించింది. కాగా టొరంటోలో జరిగిన మరో గ్రూప్-I మ్యాచ్‌లో సెనెగల్ 5-0 తో ఇరాక్‌ను ఓడించింది.

ఎఫ్ఐహెచ్ ( FIH) పురుషుల ప్రో లీగ్ హాకీలో, లండన్‌లో జరిగిన  మ్యాచ్‌లో భారతదేశం 7-1 తేడాతో పాకిస్తాన్‌ను చిత్తు చేసింది. భారత్ తన తదుపరి మ్యాచ్‌లో రేపు ఇంగ్లాండ్‌తో తలపడనుంది.

**NSD**

**PM-SEYCHELLES VISIT:**

Prime Minister Narendra Modi will embark on a three day state visit to Seychelles this morning to attend the Golden Jubilee celebrations of the National Day of Seychelles as the Guest of Honour. Prime Minister last visited Seychelles in 2015. External Affairs Ministry said in a statement that a contingent of the Indian defence forces, along with two Indian Navy ships, will participate in the celebrations. During the visit, Prime Minister will hold talks with President of Seychelles, Dr. Patrick Herminie and review the full spectrum of bilateral cooperation and exchange views on regional and international issues of mutual interest. **Prime Minister Modi will address the National Assembly of Seychelles and interact with members of the Indian diaspora during his visit. Today, he is scheduled to visit the Botanical Gardens for a Tree Plantation**

**Ceremony and visit the Seychelles Coast Guard base. India and Seychelles share a longstanding partnership rooted in shared historical, cultural and people to people ties. As a key maritime neighbour in the Indian Ocean region, Seychelles holds a special place in India's Vision MAHASAGAR and its commitment to the Global South.**

**RURAL DEVELOPMENT CONFERENCE:** Rural Development Minister Shivraj Singh Chouhan will chair the National Rural Development Conference 2026 to be held on 28th and 29th of this month in New Delhi. The two-day conference will bring together Rural Development Ministers, senior government officials and experts from all States and Union Territories to deliberate on holistic rural development, review key flagship programmes and formulate the future roadmap for rural India. Under the leadership of Union Minister Shivraj Singh Chouhan, this will be the first large-scale National Rural Development Conference of its kind. It will bring the Centre and the States together to evolve a shared strategy for the development of villages. The discussions will focus on the effective implementation of the VB-G RAM G Act, strengthening planning processes at the Gram Panchayat level and ensuring efficient utilisation of resources.

**SHAH LAUNCH -BHARAT TAX:** Union Home and Cooperation Minister Amit Shah will launch India's first cooperative based taxi service, Bharat Taxi, in Gujarat at the Mahatma Mandir in Gandhinagar today. Mr Shah who is on a three day visit to Gujarat is also scheduled to launch several key initiatives and chair review meetings. Our correspondent reports that along with Chief Minister Bhupendra Patel, Deputy Chief Minister Harsh Sanghavi, representatives from cooperative sector and more than 4,000 drivers will participate in the programme. During the event, top-performing drivers will be presented with platform share certificates. ___ ***Developed by Sahkar Taxi Cooperative Limited with the support of eight major cooperative institutions including Amul, IFFCO, and NABARD, Bharat Taxi operates on a zero-commission model to pass the maximum financial benefits directly to drivers. Since its soft launch in December last year, the platform has registered over 1.5 lakh drivers and seven lakh customers in Gujarat alone, completing more than 3,500 rides daily.***

**FUR. REV. GOYAL-CETA:** Minister of Commerce and Industry Piyush Goyal today announced the deployment of one thousand advisory personnel across the country and the upgradation of the trade portal to help businesses maximise the benefits of the India-UK Comprehensive Economic and Trade Agreement (CETA). Addressing the 10th Annual UK-India Week in London today, Mr Goyal said that the India-UK partnership has expanded beyond traditional trade to encompass strategic sectors such as technology, sovereign AI, critical minerals, defence and clean energy. Highlighting the benefits of the agreement for Indian professionals, the Minister said that it provides a five-year exemption from social security contributions for eligible Indian professionals working in the United Kingdom. He added that CETA enables Indian professionals to redirect these savings into interest-bearing, tax-free provident fund accounts in India. Mr Goyal said that India today represents trust, talent, inclusive growth and a stable environment, adding that the country offers immense opportunities for global partnerships and co-creation. He also underlined the role of Indian enterprises in contributing towards the country's long-term economic growth aspirations. The Minister said that India moved from the Fragile Five to being recognised as the world's biggest opportunity under the leadership of Prime Minister Narendra Modi. He said that India-UK CETA is focused on bringing the best of both countries to each other.
**BYTE- PIYUSH GOYAL**

**JAISHANKAR - IFS OFFICERS:** External Affairs Minister Dr S Jaishankar today met officers of Indian Foreign Service 2010 batch undergoing Mid-Career Training Program-II in Delhi. In a social media post, Dr Jaishankar said he underscored the importance of preparing a foreign policy for Viksit Bharat. He further stated that as the IFS officers assume greater responsibilities in service, their experience, capabilities and judgements become all the more important.

**J&K BOOSTS YATRA SECURITY:** In Jammu and Kashmir security forces intensified preparations for the annual Amarnath Yatra by conducting extensive patrolling, area domination exercises and cordon-and-search operations across Jammu district ahead of the pilgrimage beginning on July 3. Akashvani Jammu Correspondent reports that Police, along with the CISF and BSF, carried out long-range patrolling in the Arnia border belt,

covering Rathana, Salehar, Chak Jagtoo and adjoining areas to strengthen border surveillance and deter anti-social activities.

In Venezuela, death toll in two powerful earthquakes has risen to 920. Nearly three thousand three hundred people have been injured. Rescuers are searching through rubble in a rush to save lives after earthquakes struck near the capital. The first 7.2-magnitude quake was followed seconds later by an even stronger 7.5-magnitude one, both occurring close to the surface, making destruction more severe.

**EVE OPERATION AMISTAD:** India today launched Operation Amistad in response to devastating earthquakes in Venezuela that caused extensive loss of life, injuries and widespread destruction. Operation Amistad is a Humanitarian Assistance and Disaster Relief mission in a gesture of solidarity with the people of Venezuela.

**IMD-WEATHER:** The India Meteorological Department (IMD) has said that conditions are favourable for further advance of southwest monsoon into more parts of Gujarat, Madhya Pradesh, Chhattisgarh, Jharkhand, Bihar, Uttar Pradesh and Uttarakhand during the next three to four days. According to IMD, northeast India, Sub-Himalayan West Bengal and Sikkim will experience heavy to very heavy rainfall during the week.

**CRICKET T20:** In Men's Cricket, Ireland defeated India by 34 runs in the first T20 International of the two-match series in Belfast last night. This is Ireland's first victory over India in any format. The second and final T20 International of the series will be played on tomorrow

**FIFA WORLD CUP:** In FIFA World Cup 2026, France defeated Norway 4-1 in Massachusetts, US while Senegal beat Iraq 5-0 in Toronto in the final round of Group I games. In another Group I match, Senegal defeated Iraq 5-0..

In the FIH Men's Pro League Hockey, India thrashed Pakistan 7-1 at the Lee Valley Hockey and Tennis Centre in London.